## దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే...

# సిపిఐ నిరంతర పోరాటం



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 03 మే, 2025 | పేజీలు : 08


## విద్యార్థులు సమ్మర్ క్యాంపును

# సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**ప్రజాపక్షం/రామడుగు:** విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే పోటీతత్వాన్ని పెంపొందించాలని పలు సంస్థలు నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ందరూ సద్వినియోగం చేసుకుని సమాజంలో ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సంయుక్తంగా వెదిరలోని ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో నిర్వహించిన రెండో దశ ఒలంపియాడ్ పరీక్ష విజేతలకు కలెక్టర్‌తో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి, ఇతర అతిథులతో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల 8వ, 9వ తరగతి విద్యార్థుల సౌకర్యార్థమై అల్ఫోర్స్ విద్యా సంస్థల సౌజన్యంతో విద్యార్థులకు అత్యుత్తమ విద్యను ఉపాధ్యాయులచే ఉత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులను నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఉపాధ్యాయ బృందానికి, సౌకర్యాలను కల్పించిన నరేందర్‌రెడ్డిని కలెక్టర్ అభినందించారు. ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ సూచన మేరకు ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు చేయూతనందించడానికి తమవంతు సహాయంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్‌లో శిక్షణ ఇప్పించామని, నిర్వహించిన పరీక్ష లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. 8వ తరగతిలో మొదటి బహుమతి బి.రాజేష్, ద్వితీయ బి.కీర్తి, తృతీయ జి.రామ్ చరన్, 9వ తరగతిలో మొదటి ఆర్.శివ సాయి, ద్వితీయ కె.సుభి హాస్, తృతీయ కె.తేజేశ్వర్‌లు బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రామ డుగు తహసీల్దార్ రాజేశ్వరి, ఒలంపియాడ్ సమన్వయకర్తలు అశోక్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇన్‌చార్జి ఉపాధ్యా యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశ్వంలోనే మొట్టమొదటి

# ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి

### సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం

### తెలంగాణ గ్రామ వికాస్ ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్ట మొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్టు నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ పరిధి లోని వాగేశ్వరి డిగ్రీ, పిజి కళాశాలలో దేవర్షి నారద జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా, వక్తగా హాజరై మాట్లాడుతూ నారద మహర్షిని మొట్టమొదటి పాత్రికేయుడిగా పరిగణిస్తూ ప్రతి సంవత్సరం నారద జయంతిని ప్రపంచ పాత్రికేయ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. సమాచార భారతి ఆధ్వర్యంలో నారద ప్రాముఖ్యత, పాత్రికేయ రంగం యొక్క పాత్ర, జాతీయవాద అవగాహన గురించి తెలపడానికి ప్రతి ఏటా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశ నిర్మాణంలో పత్రికా రంగానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజాస్వామ్యంలో మీడియా రంగానికి నాలుగో స్థంభం అనే ఒక విశిష్ట గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వం తర్వాత అత్యంత శక్తివంతమైన స్థానం మీడియారంగం, పాత్రికేయులకే దక్కుతుందన్నారు. ప్రస్తుత మీడియా రంగంలో సామాజిక విలువలు, విశ్వాసం, నిబద్ధతతో ఉన్న పాత్రికేయులకు సమాచార వ్యవస్థలకు, సంస్థలకు, దేశ హితం కోరే వార్తలకు ప్రాధాన్యం సమాజ హితం కోసం చేసే రచనలు పెరగాలని వారు అన్నారు. ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య, గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్, విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లిఖార్జున్ తో పాటు జిల్లా లోని వివిధ పత్రికల, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా, విలేకర్లు, కెమెరామెన్లు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న విడిసిలు

### విడిసి నుంచి గంగపుత్ర సంఘం బహిష్కరణ

### కోటార్మూర్ విడిసి తీర్మానం

### విడిసి ఆగడాలపై చర్యలు తీసుకోరా!

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణం లోని కోటార్మూర్ గ్రామాభివృద్ధి కమిటి లోని గంగపుత్ర సంఘం సభ్యుడు ప్రశ్నించినందుకు రూ. 12 వేలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించలేదని గ్రామాభివృద్ధి కమిటి నుంచి 32 కుటుంబాలు గల గంగపుత్ర సంఘాన్ని బహిష్కరించారు. ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్‌లో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గత ఏడాది నిర్మించిన హనుమాన్ ఆలయానికి భూమి ఇచ్చిన దాతల పేర్లు శిలాఫలకంపై పెట్టారు. గత విడిసి సభ్యులు ఈ దాతల పేర్లు పెట్టలేదని, ప్రస్తుత విడిసి సభ్యులు ఎలాంటి చర్చ జరపకుండానే భూమి దాతల పేర్లు ఏవిధంగా పెట్టారని గంగపుత్ర సంఘం సభ్యుడు ప్రశ్నించి, వాట్సాప్ గ్రూప్‌లో పెట్టారు. గంగపుత్ర సంఘం సభ్యులతో పాటు ఇతర కులాలకు చెందిన కొందరు సభ్యులు సైతం పేర్లు పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈవిధంగా ప్రశ్నించినందుకు విడిసి పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసి ప్రశ్నించిన వారిని సమావేశానికి పిలిపించారు. అయితే నాలుగైదు కులాలకు సంబంధించిన సభ్యులు ప్రశ్నించిన వారిపై విడిసి పెద్దలు ఎలాంటి చర్య తీసుకోలేదు. కేవలం గంగపుత్ర సంఘానికి చెందిన సభ్యుడు ప్రశ్నించినందుకుగాను ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగపుత్ర సంఘానికి రూ. 12 వేలు జరిమానా విధించారు. జరిమానాను గంగపుత్ర సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. అందరితోపాటు తమను శిక్షించాలి తప్ప ఒక్క సంఘానికి జరిమానా విధించడం సమంజసం కాదన్నారు. కాబట్టి విడిసి పెద్దలు విధించిన జరిమానా చెల్లించమని స్పష్టం చేశారు. దీంతో గ్రామాభివృద్ధి కమిటి సమావేశమై 32 కుటుంబాలున్న గంగపుత్ర సంఘాన్ని విడిసి నుంచి బహిష్కరించారు. కోటార్మూర్‌లోని చెరువు నీరు ఖాళీ చేసే విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసినందుకు నాలుగైదు నెలల కిందట గంగపుత్ర సంఘానికి 17 వేలు జరిమానా విధించారు. గ్రామ విడిసిలో గంగపుత్ర సంఘం సభ్యులకు గత కొన్ని రోజుల నుంచి రానివ్వకపోవడం పట్ల సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కోల్‌సిటిని క్రైమ్‌సిటిగా కాకుండా

# హెల్త్‌సిటిగా మార్చండి!

### * నిబంధనలు పాటించరు, అనుమతులు ఉండవు.. ఆపై బెదిరింపులు

### * గోదావరిఖనిలో కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల ఆర్థిక దోపిడి

### * డిఎంహెచ్‌ఒను చంపేస్తామన్న వారికి అండగా అధికారం

### * జర్నలిస్టులను అవమానించడం దురదృష్టకరం, సరికాదు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆస్పత్రుల ఆగడాలు, ఆర్థిక దోపిడీ ఏలాంటి అనుమతులు లేకున్నా అధికార పార్టీ నేతల అండదండలు ఉంటే సరిపోతుందనే ధీమాతో ఉండడం సిగ్గుచేటని, గతనెల 26న పెద్దపల్లి డిఎంహెచ్‌వో స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని, స్కానింగ్ యంత్రానికి ఏలాంటి అనుమతులు లేవని నమ్మదగిన సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చి తనిఖీ చేస్తుంటే ఆస్పత్రి నిర్వా హకులు ఒకరు, కొందరు అధికార పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ఆస్పత్రికి చేరుకొని జిల్లా వైద్యాధికారి ఓ మహిళ అని కూడ చూడకుండా ఆమెపై దౌర్జన్యం చేయడం, చంపేస్తామని బెదిరింపులకు పాల్పడటం దుర్మార్గపు చర్య అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక ప్రాంతమైన కోల్‌సిటిని హెల్త్‌సిటిగా మార్చాల్సింది పోయి క్రైమ్ సిటిగా మార్చుతారా? అని అధికార పార్టీ నేతలను ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాంతానికి ఆంధ్ర నుంచి వలస వాదులుగా వచ్చి కాలుష్యం బారినపడ్తున్న వ్యక్తుల రోగాలను ఆసరాగా చేసుకొని ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని విమర్శించారు. తనిఖీ అధికారి వద్ద ఉన్న విచారణ పంచానామా పత్రాలను బలవంతంగా తీసుకొని చింపివేయడం వారి ఆగడాలకు నిదర్శ నమన్నారు. అలాంటి వారిని స్థానిక ఎమ్మెల్యే మందలించాల్సింది పోయి ప్రెస్‌మీట్‌లో వారిని పక్కన కూర్చొపెట్టుకొని మాట్లాడటం వారిని ప్రోత్సహించినట్లుగా ఉందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల నిర్వాహకులను ఏమి అనవద్దని చెప్పడం సరైందికాదన్నారు. ప్రైవేటు ఆస్పత్రులపై ప్రేమ చూపడం కాదు, ప్రభుత్వ ఆస్పత్రులను ప్రోత్సహిస్తూ అన్నివిధాల సదుపాయాలు కల్పించాలన్నారు. పోరాటాల పురిటి గడ్డ రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలను, ఇక్కడి జర్నలిస్టులను బెదిరింపులకు గురిచేస్తే ఏవరూ భయపడరనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ప్రజలు ఓట్ల ద్వారా సరైన సమయంలో, సరైన సమాధానాన్ని చెబుతారన్నారు. ఇప్పటికైన గోదావరిఖనిలోని ప్రైవేటు ఆస్పత్రులను తనిఖీ చేసి నిబంధనలు పాటించని, అనుమతులేని వాటిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దినేష్ కోరారు.

# హనుమాన్ చాలీసా గోడ ప్రతులను ఆవిష్కరణ

ప్రజాపక్షం/కొత్తపల్లి : కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం చింతకుంటలో 11న శ్రీసీతా రామ భక్త హను మాన్ సహిత దేవాలయంలో 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చాలీసా పారాయణ బృంద సభ్యులు పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షాస్వాములు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సంబంధిత గోడ ప్రతులను ఎమ్మెల్యే ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# హై ఓల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే జ్యూస్ సెంటర్

ప్రాణాలను ప్రమాదంలో నెడుతున్న నిర్వాహకులు

ప్రజాపక్షం/కరీంనగర్ : వేసవి వేడిలో ఉపశమనం కోసం జ్యూస్ కోసం వచ్చే ప్రజలను ఆకర్షించేందుకు కొంతమంది ప్రమాదాన్ని లెక్క చేయకుండా జ్యూస్ సెంటర్ల వ్యాపారాన్ని నడుపుతున్నారు. కరీంనగర్‌లోని స్థానిక పాస్‌పోర్టు కార్యాలయం ఎదురుగా హై ఓల్టేజ్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేసుకుని నిర్బంధ జాగ్రత్తలకు కళ్లెం వేసి జ్యూస్ సెంటర్ నిర్వహిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. సమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ 11 కిలో ఓల్ట్‌లకు పైగా విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా కనీస భద్రతా ప్రమాణాలు పాటించకుండా వ్యాపారం నడుపుతూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. వినియోగదారులు ట్రాన్స్‌ఫార్మర్‌కు అతి సమీపంలో కూర్చోవడంతో విద్యుత్ లీకేజీ అయితే ప్రమాదం తప్పదన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సంబంధిత విద్యుత్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

ప్రజాపక్షం/ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను శుక్రవారం గ్రామ యువ నాయకుడు ధర్మేందర్ మహిపాల్ రాజు విద్యార్థులను శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందించి అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఇదే ఉత్సాహంతో ఉన్నత చదువులలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగరాజు, కావటి మహిపాల్, తోట ధర్మేందర్, బొబ్బిలి రాజశేఖర్, వంగపెల్లి వెంకటేష్, శ్రీను, ఉపాధ్యాయులు భూపతి, రాజిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట కోతలు వద్దు

మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం



ప్రజాపక్షం/జమ్మికుంట : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. బస్తాకు తరుగు పేరిట రెండు కిలోలు కట్ చేస్తున్నారంటూ రైతులు వారి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఏపిఎంతో ఫోన్‌లో సంప్రదించి బస్తాకు కిలో కంటే ఎక్కువ కట్ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరిం చారు. రైతులు, హమాలీలకు మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని కోరగా సంబంధిత సిబ్బందిని వెంటనే అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఆటో రథ యాత్ర ర్యాలీ



ప్రజాపక్షం/కరీంనగర్ : 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 25న మెదక్ జిల్లా నుంచి ప్రారంభమైన రాష్ట్రవ్యాప్త ఆటో రథయాత్ర 8వ రోజు కరీంనగర్ చేరుకుంది. ఈ సందర్భంగా రథ యాత్ర నిర్వహిస్తున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ మంద రవి కుమార్‌కు కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మద్దెల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలుకుతూ కోర్టు చౌరస్తా డా.బిఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పూలమాల వేసి ఆటో ర్యాలీ ప్రారంభించారు. మంద రవికుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ కార్పోరేషన్, జీవనభృతి, మరణించిన ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ప్యాకేజీ, ఇన్సూరెన్స్‌పై సబ్సిడీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కోటా, ఐదు లక్షల ప్రమాద బీమా యథావిధిగా కొనసాగించాలన్న డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఆటో రథయాత్ర మే 27 వరకు హైదరాబాద్‌కు చేరుకుని ఇందిరాపార్కు వద్ద ఆటో డ్రైవర్ల ఆకలికేక బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో సంఘ ప్రధాన కార్యదర్శి బండ సంపత్ పటేల్, ఉపాధ్యక్షుడు మద్దుల రాంగోపాల్ రెడ్డి, మఠం సాగర్, లూనార్ నరసింహా నాయక్, అంతగిరి సంపత్, ఇరవేని కుమార్, కూకట్ల సంపత్, వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్, బొటుకు ఐలయ్య, సుధగోని అనిల్ గౌడ్, నగర ఆటో డ్రైవర్లు తదితరులున్నారు.

# మండలంలో పోషణ పక్వాడ అవగాహన సదస్సులు



ప్రజాపక్షం/శంకరపట్నం : మండలంలోని తాడికల్ గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీమతి, కేశవపట్నం, చింతలపల్లి గ్రామాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, సన, రాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, హెల్త్ సూపర్వైజర్ అనిల్, ఏఎన్ఎంలు అంగన్‌వాడీ టీచర్లు పుణ్యవతి శిరీష, ఆశా వర్కర్లు, టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# సెయింట్‌పాల్స్‌లో ఆర్సిప్లేన్,డ్రోన్ ఫ్లయింగ్‌పై వర్క్‌షాప్



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్‌లోని సెయింట్ పాల్స్ పాఠశాలలో సర్టిఫైడ్ పైలట్ల మార్గదర్శకత్వంలో డ్రోన్ ఫ్లయింగ్, ఆర్సి ప్లేన్‌పై 3 రోజుల పాటు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఏరో మోడలింగ్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5,6 వ తేదీలలో థియరీ క్లాసులు, 7న ప్రాక్టికల్ క్లాసులు ఎస్సారార్ కళాశాలలో నిర్వహించబడునన్నారు.వివరాలకు 9701 667421 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

**సమ్మర్ క్యాంపు ప్రారంభం :** బాలబాలికలు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొనుటకు వావిలాలపల్లి సెయింట్ పాల్స్ పాఠశాలలో సమ్మర్ క్యాంపు మే 1 నుంచి 31 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించబడుతున్నదని ప్రిన్సిపాల్ ప్రియదర్శిని పేర్కొన్నారు. శిక్షణ అంశాలలో 3 నుంచి 6 సంవత్సరాల బాలబాలికల కోసం సింగింగ్, డ్యాన్స్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, 7 నుంచి 15 సంవత్సరాల బాలికల కోసం కూచిపూడి, జుంబ డ్యాన్స్‌లలో శిక్షణ, 11నుంచి 18 సంవత్సరాల బాలబాలికల కోసం ఏరో మోడలింగ్‌లో డ్రోన్ ఫ్లయింగ్, ఆర్సి ప్లేన్ నిర్వహణపై మే 5నుంచి7 వరకు 3 రోజుల వర్క్‌షాపు నిర్వహించబడునని తెలిపారు. క్రికెట్, చెస్, కీ బోర్డు ప్లే, కరాటే, బాక్సింగ్, అందమైన చేతి రాత కొరకు కాలిగ్రఫీలో శిక్షణ ఇవ్వబడునని, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మొరాయిస్తున్న ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్

ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు



ప్రజాపక్షం/శంకరపట్నం : కరీంనగర్ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఆదర్శ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 16 ఆటోమేటిక్ వరి ధాన్యం శుద్ధి యంత్రాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. అందులో భాగంగా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం ఉపమార్కెట్‌లోని ఆదర్శ వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఒక యంత్రం ఇవ్వగా గత మంగళవారం తాడికల్ సొసైటీ చైర్మన్ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ యంత్రం మనుషుల అవసరం లేకుండానే స్వయంగా రాశిలోని ధాన్యాన్ని ఎత్తుకుని తాలు, వడ్లను వేర్వేరు చేసి శుద్ధి చేస్తుంది. అయితే ప్రారంభం రోజు నాటి నుంచే ఈ యంత్రం మొరాయిస్తుండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండుటెండలో కార్మికుల కొరత, వాతావరణంలో మార్పులు సంభవిస్తుండడంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఏమవుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్‌ను బాగుచేయించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, వెంట వెంటనే కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత మార్కెట్ కమిటీ బాధ్యులను రైతులు కోరుతున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ప్రజాపక్షం/రామడుగు : వివిధ అనారోగ్య కారణాలతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్దిదా రులు 72 మందికి రూ.17 లక్షల 72000 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమి టీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, నాయకులు తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శరాం గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు భరోసా

మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి



ప్రజాపక్షం/గంగాధర : గంగాధర మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్దిదారులకు రూ. 21 లక్షల 16 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఏఎంసి చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని అన్నారు. గంగాధర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, తదితరులున్నారు.

# విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

ప్రజాపక్షం/ధర్మపురి : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఆగ్లోవేదిక్ ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థులు ఎస్సెస్సీ ఫలితాలలో మండలంలోని మొదటి ఆరు ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచారు. వారిలో మద్దెల జోనాథన్ జోసెఫ్ 578, మరియమ్ మజహర్ 576, సంగనబట్ల అక్షర 571, చీపిరిశెట్టి రిత్విక 570, అయ్యోరి నిఖిత 569, బుగ్గారపు ప్రశస్త 564 మార్కులు సాధించారు. భవిష్యత్తులో మరింత కష్టపడి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులను అభినందించారు. ఆగ్లోవేదిక్ పాఠశాల కరెస్పాండెంట్ సంగనబట్ల దినేష్, ప్రిన్సిపాల్ తోట శంకర్, డైరెక్టర్లు గట్ల శ్రీనివాస్, ఎస్.సంతోష్, నాయకులు చీపిరిశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటే దేశాన్ని ఏ శక్తి ఆపలేదు



ప్రజాపక్షం/హుజురాబాద్ : దేశ ప్రజలంతా ఐక్యంగా ఉంటే ప్రపంచంలోని ఏ శక్తి సైతం అడ్డుకోదని బిజెపి సీనియర్ నాయకుడు, సామాజికవేత్త కాసెట్టి కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ గడ్డపై పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నాయని పహల్గామ్ దాడి మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ సంఘటన తర్వాత యావత్ దేశం ఆగ్రహం వెల్లువెత్తుతోందన్నారు. పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తున్నారన్నారు. జమ్మూకాశ్మీర్ ప్రజలు వీధుల్లోకి వచ్చి ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారన్నారు. ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నాయని, పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనంటూ ప్రతి కోరుకుంటున్నారని, ఈ సమయంలో అందరూ మోడీ ప్రభుత్వానికి, ఇండియన్ ఆర్మీకి అండగా నిలవాలని కోరారు.

## రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయండి!



**ప్రజాపక్షం/గోదావరిఖని:**రాష్ట్ర సచివాలయం లో రాష్ట్ర నూతన చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావును రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్ ఠాకూర్ శుక్రవారం కలిశారు. సీఎస్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. సీఎస్ అనుభవం, పరిపాలన నైపుణ్యంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఎన్‌టిపిసిలో కాంట్రాక్టు కార్మికుడు మృతి

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం ఎన్‌టిపిసి విద్యుత్తు కేంద్రంలో తాను పనిచేస్తున్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో కాంట్రాక్టు కార్మికుడు కాగేశ్వర్ సునానీ(45) శుక్రవారం మృతిచెందాడు. తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. ఒరిస్సాకు చెందిన ఇతడు స్థానిక పీకె రామయ్య కాలనీలో ఉంటున్నాడు. సునానీ భార్య పరుపుల సునానీ ఫిర్యాదు మేరకు ఎన్‌టిపిసి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## బలహీనవర్గాల బలం రాహుల్ గాంధీ

కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు మహేష్

**ప్రజాపక్షం/పెద్దపల్లిటౌన్:** బలహీన వర్గాల బలం అధినేత రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ అనుబంధ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెం డ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన రాహుల్ గాంధీ దేశంలో ఉన్న బలహీ నవర్గాలకు వారెంతో వారికంత వాటా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీనవర్గాలు బాగుప డతాయని ఆలోచన చేశారని తెలిపారు. తెలం గాణలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేసి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించినసమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్ దరువుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్‌ఒపై దౌర్జన్యం చేసిన వైద్యులపై కేసులు పెట్టాలి




**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి విధులకు ఆటంకం కలిగించి భయభ్రాంతులకు గురి చేసిన గోదావరిఖని మమత హాస్పిటల్ యజమాన్యం, వైద్యులు,సిబ్బందిపై కేసులు నమోదు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 26న జిల్లా వైద్యాధికారి డా.జి.అన్న ప్రసన్న కుమారి విధి నిర్వహణలో బాగంగా గోదావరిఖని మమత హాస్పిటల్ తనిఖీ చేయాగా అందులో అనుమతిలేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించారని తెలిపారు. చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరమని, తన విధి ప్రకారం చర్యలకు వైద్యులు నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి అడ్డుపడ్డారని అన్నారు. డిఎంహెచ్‌ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారిని నానా విధాలుగా బెదిరించిన డాక్టర్లపై తక్షణమే కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మహాంకాళి స్వామి, అతని అనుచరులు, హాస్పిటల్ యజమాన్యం, రిసెప్షనిస్ట్ ఆనంద్ ద్వారా అధికారినిపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ, పెద్దపల్లి అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ సంకంపల్లి లక్ష్మయ్య, కట్కూరి సందీప్, కొంకటి లింగమూర్తి, పెద్దపల్లి, సుల్తానాబాద్ మండలాల కన్వీనర్లు బుసెల్లి నారాయణ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5న యూపిఎస్సీ-సిఎస్‌ఎటి ప్రవేశ పరీక్ష

జిల్లామైనారిటీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జూన్ 05న యూపిఎస్సీసిఎస్‌ఎటి పరీక్ష శిక్షణ కొరకు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఉంటుందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జే.రంగారెడ్డి శుక్రవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు యూపిఎస్సి – సిఎస్‌ఎటి 2026 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని, ఈశిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు.హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు అందరూ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5లక్షల రూపాయలకు మించకూడదని తెలిపారు. యుపిఎస్సి (సిఎస్‌ఎటి 2026) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ/ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థుల దరఖాస్తులు ఆన్‌లైన్ https://cet.cgg. gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా మే 24 లోపు స్వీకరిస్తామని అన్నారు. యుపిఎస్సి (సిఎస్‌ఎటి 2026) శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష జూన్ 5న ఉదయం 10.30 నుండి 12.30 గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వ హించబడుతుందని, ఇతర వివారాలకు ఆన్‌లైన్ ఇతర వివరాలకు www.cet.cgg.gov. in/tmr eis వెబ్సైట్‌లో, ఈ మెయిల్ directormscccc telangana@ gmail. com, ఫోన్‌నెం. 04023236112లో పని దినాలలో సంప్రదించా లని జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## టిజిఎంఆర్ జేసి విద్యార్థుల ప్రతిభ అభినందనీయం



**ప్రజాపక్షం/ముత్తారం :** ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామానికి చెందిన చొప్పరి మల్లేశ్వరిశంకర్ దంపతుల కుమార్తె సాహిత్య సీనియర్ ఇంటర్ ఎంపీసీ లో 1000 కి 947 మార్కులు సాధించిన విద్యార్థిని ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లా ప్రగతిని రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేసిన విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా మంచి మార్కులు తెచ్చుకొని తమ జీవితాలను వెలుగు బాటలో ఉండే విధంగా కృషి చేస్తూ తల్లిదండ్రుల ఆశలను సఫలీకృతం చేయాలని ఆకాంక్షించారు.అంతేకాకుండా విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గొప్ప విశేషమని భారత దేశ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యంగా పాటుపడుతూ దేశ సమగ్ర అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రుల యొక్క ఆశయ సాధనకు కృషి చేయాలని కొనియాడుతూ విద్యార్థులు ఈ విధమైన మార్కులు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక వర్గానికి, యాజమాన్యానికి శుభాభినందనలు తెలియజేశారు.

## మహిళా కానిస్టేబుల్‌పై సిఐకి ఫిర్యాదు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** తనపై మల్లాపూర్‌కు చెందిన అంజిరెడ్డి అనే వ్యక్తి దాడి చేశాడని మల్లా పూర్ పోలీ స్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్‌ఐఆర్ చేసే క్రమం లో మహిళా కానిస్టేబుల్ ఒక నె ల ముందుగా ధరఖాస్తు వచ్చిన ట్లు నమోదు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు దారురాలు ఏలేటి లక్ష్మి అనే మహిళ మెట్‌పల్లి సిఐకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. లక్ష్మి తెలిపిన ప్రకారం అంజిరెడ్డి అనే వ్యక్తి 1 జనవరి 2025వ సంవత్సరం దాడి చేసినట్లు తాను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, ధరఖాస్తు స్వీక రించిన ఎస్సై కేసు నమోదు చేశారని, ఎఫ్‌ఐఆర్ చేసే క్రమంలో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ ఎఫ్‌ఐఆర్‌లో 21 డిసెం బర్ 2024న దాడి జరిగినట్లు నమోదు చేయడంతో సిఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనపై దాడి జరిగినప్పటికీ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంతోనే తాను ఎస్పీని ఆశ్రయించగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారని, దాని ఉద్దేశ్యంతోనే తప్పుగా ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారని, మహిళగా న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా తనకు అన్యాయమే జరిగిందన్నారు. తీరా కేసులు చేసినప్పటికీ ఇలా తప్పుగా నమోదు చేసి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఒక మహిళా కానిస్టేబుల్‌పై మరో మహిళ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## తుది జాబితా 2రోజులలో తయారు చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల తుది జాబితా 2 రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో మాట్లాడుతూ మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 ,అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించవచ్చని అ న్నారు.ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తా హాసిల్దార్ జ్యోతి,పంచాయతీ సెక్రటరీలు,అధికారులు పాల్గొన్నారు.

## మే 6న జాబ్ మేళా

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 6న మంగళవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం తెలిపారు.కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు, ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 6 న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెం.225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 6309518695, 709317 2221, 7093172221, 709317222 89853 36947,, నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరు పతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## మంచిర్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏర్పాటు చేయాలి

✻ కేంద్ర మంత్రిని కోరిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** మంచిర్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టును తక్షణం ఏర్పాటు చేయాలని కేంద్ర న్యాయశాఖ మంత్రిని కోరినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖనిలో ఆయన మాట్లాడుతూ, న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మొఘువాల్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మంత్రికి వివరించినట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో న్యాయస్థానాలు సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున దళిత, గిరిజన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అందుబాటులోఉండేలా మంచిర్యాల జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టును తక్షణమే ఏర్పాటు చేయాలని కోరగా, కేంద్ర మంత్రి స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు రామచందర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్ణయం హర్షనీయం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** దేశ జనగణనలో కుల గణనను చేర్చాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా గొ ల్లపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సా మాజిక న్యాయం ,సమత స్థాపన దిశగా ఇదొక గొప్ప ముందడుగని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాల ఒత్తిడి జంతర్ మంతర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన పోరాట ఫలితమే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపట్టబోయే జన గణనలో కుల గణనను కూడా చేస్తామని ప్రకటించడంతో సమస్త బీసీ సంక్షేమ సంఘాలు తరుపున నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నాం అని అన్నారు. ఎన్నో సంవత్సరాల పోరాట ఫలితాల దిక్సూచి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కుల గ ణన, దేశంలో బీసీల శకం ఆరంభమైంది కుల గణన విషయంలో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ కా లం నుంచి విస్తృతమైన చర్చలు పోరాటాలు ధర్నాలు జరుగుతున్నప్పటికీ వారు చిత్తశుద్ధితో బీసీల ఆంక్షలు వ్యతిరేకించినారు.ఈనాడు బీసీలపై ప్రధాని మోడీకి ఉన్న ప్రేమ చిత్తశుద్ధి వల్ల నేడు సహకారం అయింది. కులాల లెక్కలు తీయడం ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధతతో పాటు అనేక విజయాలు సొంతంగా ఉన్నాయని ఇది బీసీల యొక్క మొదటి విజయం గా భావిస్తున్నాం అని అన్నారు.కుల గణనలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో కొందరు కాంగ్రెస్ నాయకులు కుల గణనన రాహుల్ గాంధీ ద్వారానే ప్రకటించడం జరిగిందని అనడం చాలా విడ్డూరంగా ఉందని 55 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఎందరో ప్రధాన మంత్రులు కాంగ్రెస్ వారు ఉండగా బీసీ కుల గణన ఎందుకు చేయలేదో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి. కుల గణనన నిజమైన హీరో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెందుతుంది. అలాగే జాజుల శ్రీనివాస్ గౌడ్ దేశవ్యాప్తంగా చేపట్టిన బీసీల పోరాటం వల్లనే ఇది సాధ్యమైంది నిజమైన కుల గణన హీరో జాజుల శ్రీనివాస్ గౌడ్ అని మేము సగౌరవముగా చెప్పుకుంటున్నాం. వీరిద్దరే కులగనన సాధించిన హీరోలని మేము కొనియాడుతున్నాం. రేవంత్ రెడ్డి కృషి జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన నిర్ణయముగా అభివర్ణిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రక్రియను తొందరలో పూర్తి చేయడంతో పాటు జనాభా దామాషా ప్రకారం గా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగాలు రాజకీయ రంగంలో రిజర్వేషన్లను పెంచాలని నరేంద్ర మోడీ ని కోరుతున్నాం .జనగణలతో పాటు కులగనన చేపట్టినంత మాత్రాన బీసీలకు రిజర్వేషన్లు దక్కవు అందుకు అనుగుణంగా కేంద్రము ఒక బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నాం 50% బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పి ంచాలని డిమాండ్ చేస్తున్నాం.అలాగే అగ్రవర్ణాలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లను వెంటనే రద్దు పరచాలి. దేశవ్యాప్తంగా 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఏల అమలు చేస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం 10 శాతం ఉన్న అగ్రవర్ణాలలో పేదలు కేవలం రెండున్నర శాతమే ఉన్నారు. వారికి రెండున్నర శాతం రిజర్వేషన్లే ఇవ్వాలని మేము కోరుతున్నాం బీసీలకు అన్యాయం చేసే ఏ ప్రభుత్వాన్ని అయినా బీసీ సంఘాలు తమ పోరాడాలతో సాంకేతమైన భావనతో మా హక్కులను మేము సాధించుకుంటామనేందుకు నిదర్శనమే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు మేలు చేస్తుందనే భావనతో ఉన్నాము ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక అద్భుతమైన కార్యక్రమం గా భావిస్తున్నాం, కానీ ఆ పథకాన్ని అర్హులకు కాకుండా అనర్హులకు ఇవ్వడం సరియైన విధానము కాదు క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ తాసిల్దార్ ఎంపీడీవో లు గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి గుడిసెలు ఉన్న పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేలా చేయాలని ఈ పథకంలో ఎలాంటి స్థానిక రాజకీయ నాయకుల జోక్యం ఉండకుండా అధికారులు ,పకడ్బందీగా లబ్ధిదారులను గుర్తించాలని కోరారు . ఈ కార్యక్రమం లో ఓరగంటి భార్గవ్ రామ్ ,కాళ్ల రాజయ్య ముదిరాజ్,కంకణాల లక్ష్మ ణ్ ,ఎలివేణి గంగయ్య ,కంకణాల రిషి కుమార్ ,జెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు .

# రాజన్న ను దర్శించుకున్న దేవాదాయ శాఖ అధికారులు



**ప్రజాపక్షం/ వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శుక్రవారం దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు డి.కృష్ణప్రసాద్, టంకశాల వెం కటేష్, అసిస్టెంట్ కమిషనర్ చంద్ర శేఖర్ లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు అధికారులకు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్ అధికారులకు శాలువా తో సత్కరించి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో నునుగొండ రాజేందర్, ఎడ్ల శివ, పురాణం వంశీ మోహన్, గొట్టం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పదో ఫలితాలపై కలెక్టర్ సంతృప్తి



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 4 వ స్థానం సాధించిన జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి నందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన హృదయపూ ర్వకంగా అభినందించారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ పడకూడదని, ఇది ఓ దశ మాత్రమేనని, ప్రయత్నాలు కొనసాగిస్తే విజయం తప్పదని అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులను త్వరలో నిర్వ హించే పరీక్షకు సన్నద్ధం చేయాలని అందుకు సరైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓకె రాము కో ఆర్డినే టర్లు సిహెచ్ సత్యనారాయణ, కే రాజేష్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం శుక్రవారం ఉదయం ప్రారంభిం చడం జరిగిందని వాలీబాల్ కోచ్ తాండ్ర పవన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని పట్టణ మండలంలోని పరిసర గ్రామాలలోని ఏడు నుండి 14 సంవత్సరాల బాల బాలికలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆటలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు

# ఎమ్మెల్యే కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### – బుగ్గారం మండల స్థాయిలో టోర్నమెంట్

### శ్రీవేణి గోపులాపూర్ క్రికెట్ గ్రౌండ్ లో ప్రారంభం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల స్థాయి ఎమ్మెల్యే రూలింగ్ క్రికెట్ కప్ ప్రభుత్వం విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆధ్వర్యంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ,గోపులాపూర్ మాజీ సర్పంచ్ బల్మూరి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం గోపులాపూర్ లోని అన్నంనేని శ్రీవేణి గ్రౌండ్ లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ చేతుల మీదిగా ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమం లో గోపులాపూర్ మాజీ సర్పంచ్ బాల్మూరి రామారావు,యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్,రవిందర్ రెడ్డి,బీర్పూరి తిరుపతి, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు,యువకులు పాల్గొన్నారు.

# కేశఖండన మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపల్లి గంగన్న మనుమడి కేశఖండన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ .అనంతరం మాజీ జెడ్పిటిసి,మాజీ ఎంపీపీ ,జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,చిర్ర గంగాధర్ ,కాసారపు అరవింద్ గౌడ్ ,గురిజాల బుచ్చిరెడ్డి,కొండల్ రెడ్డి ,రేవెల్ల లింగయ్య ,కొండ వెంకటేష్ గౌడ్,గడప రవి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీ ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 102 మొబైల్ ఫోన్లు సుమారు 20 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు శుక్రవారం అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన,చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సిఇఐఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సిఇఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొ బైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఆర్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందన్నారు.ఇప్పటి వరకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సిఇఐఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో, ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సింది గాఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సి ఈ ఐ ఆర్ టీం ఆర్ ఎస్సై కృష్ణ ,హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ లు అజర్ యాకూబ్,మల్లేశంలను జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , ఆర్ ఎస్సై కృష్ణ, సి ఈ ఐ ఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ అజర్,మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేత

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి భీమసౌకర్యం కల్పించి వారి కుటుంబాలకు భరోసానిస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన ఏలేటి చుక్క రెడ్డి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందాడు .ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించగా వెంటనే మృతుడికి సంబంధించిన ఎఫ్ ఐ ఆర్ కాఫీలు ,పోస్టుమార్టం రిపోర్టులను బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ విభాగానికి పంపించడం జరిగింది.అతడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మంజూరైన రూ.2లక్షల చెక్కును ఆయన భార్యనవ్యకు అందజేశారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస ్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలియజేశారు.ఉద్యమం లోంచి పుట్టుకొచ్చిన పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అని ,పేద బడుగు బలహీన వర్గాల రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీయేనని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఉపయోగించుకోండి

డివైఎస్‌ఒ రమాదేవి

**ప్రజాపక్షం/ తిర్యాణి :** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని డివైఎస్‌ఓ రమాదేవి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిర్యాణి మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆమె వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 6 వరకు జిల్లాలోని పలు మండలాల్లో 10 క్రీడాంశాలలో వేసవి క్రీడా శిక్షణ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా తిర్యాణి మండలంలో అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ లలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో క్రీడలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, వేసవి కాలంలో ఎక్కువగా నీరు తీసుకోవాలని, సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా క్రమశిక్షణతో ఆటలు ఆడి భవిష్యత్తు కార్యాచరణను ఏర్పరచుకోవాలని ఆమె క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి బండ మీనా రెడ్డి, మంచిర్యాల క్రీడల అధికారి జీవరత్నం, శిబిరం ఇంచార్జ్‌లు గుండం లక్ష్మణ్, సుభాష్, శ్రీను, క్రీడా కోచ్‌లు విద్యాసాగర్, రవీందర్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులు వైద్యసిబ్బంది కోసం ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ వైద్య చికిత్సల నిమిత్తం వచ్చే రోగుల, వైద్యసిబ్బంది కోసం ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్, ఫ్రిడ్జ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆసిఫాబాద్ డివిజన్ ఎఎస్‌పి చిత్తరంజన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్, ఫ్రిడ్జ్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దప్పిక తీర్చేందుకు డివిజన్ ప్రతి మండల కేంద్రంలో ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులతో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఐ రవీందర్, ఎస్‌ఐ లు అంజన్న, ప్రశాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూమి ఆక్రమణకు అధికారుల సహకారం

బిజెపి నేతపై బాధితుల ఆరోపణలు




**ప్రజాపక్షం / చెన్నూరు :** చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి నేత బత్తుల సమ్మయ్య తమ భూమిని ఆక్రమించి, అధికారుల సహకారంతో తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెన్నూరు పట్టణానికి చెందిన బోగె రాజం, బోగె మధునయ్య ఆరోపించారు. శుక్రవారం చెన్నూరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ ఆరోపణలు చేశారు. శివలింగాపూర్ గ్రామ శివారు సర్వే నెం 76లో తమ తల్లిదండ్రుల పేరున ఉన్న 7 ఎకరాల స్థలాన్ని సమ్మయ్య ఆక్రమించారని, దీని గురించి ప్రశ్నించిన తమపైనే అక్రమ కేసులు పెట్టించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూ సర్వే నిర్వహించి న్యాయం చేయాలని ఏళ్ల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు తమను పట్టించుకోవడం లేదని, సామాన్యులమైన తమను చులకనగా చూస్తున్నారని వారు అసహనం వ్యక్తం చేశారు. తమ స్థలంతో పాటు సమీపంలోని ఫారెస్ట్ స్థలం దాదాపు 6 ఎకరాలను కూడా సమ్మయ్య ఆక్రమించినప్పటికీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ, బిజెపి నాయకుడికి సహకరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తమ గోడు ఆలకించి, తమ భూమిని ఆక్రమించిన బిజెపి నాయకుడిపై చర్యలు తీసుకొని, తమ భూమికి రక్షణ కల్పించాలని బాధితులు రాజం, మధునయ్య కోరారు.

# మున్నూరు కాపుల ఐక్యతే హక్కుల సాధనకు కీలకం

జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్



**ప్రజాపక్షం / కాసిపేట :** మున్నూరు కాపుల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ స్పష్టం చేశారు. శుక్రవారం కాసిపేట మండలంలోని దేవాపూర్, సల్పాలవాగు సమీపంలో మండల అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ అధ్యక్షతన జరిగిన మున్నూరు కాపు నూతన కమిటీ సన్మాన సభలో ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్‌తో కలిసి మాట్లాడారు. మున్నూరు కాపులంతా ఐక్యంగా ఉండి తమకు కావలసిన హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మున్నూరు కాపు విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు అందిస్తున్నామని, పేద యువతుల వివాహానికి మంగళసూత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. పేదలకు సంఘం తరపున సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం కాసిపేట మండల మున్నూరు సంఘం నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్‌లను కూడా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లచ్చన్న పటేల్, మండల అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్, మాజీ జడ్‌పిటిసి రౌతు సత్తయ్య, జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం తిరుపతి పటేల్, జిల్లా యూత్ అధ్యక్షుడు తేంద్ర శ్యామ్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి ఇంగు నారాయణ పటేల్, గౌరవాధ్యక్షులు అగ్గు శ్రీనివాస్ పటేల్, సిద్ధం బాపు పటేల్, ఉపాధ్యక్షులు మచ్చ ఆశోక్ పటేల్, మడిపల్లి తిరుపతి పటేల్, సిద్ధం రాములు పటేల్, కోశాధికారి పొనగంటి రాజేందర్ పటేల్, సంయుక్త కార్యదర్శి సూరం కిషన్ పటేల్, పొనగంటి తిరుపతి పటేల్, గుర్రాల వేణు పటేల్, పొనగంటి అశోక్ పటేల్, పులుగం మల్లేశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మలేషియాలో అట్టహాసంగా ప్రపంచ నృత్య దినోత్సవం



జన్నారం విద్యార్థుల ప్రదర్శన

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా మలేషియాలో ఆరుద్ర నృత్య సమర్పణం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో జన్నారం మండలానికి చెందిన నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటరాజ కళాక్షేత్రం డాన్స్ మాస్టర్ నర్మదా గౌడ్ మాట్లాడుతూ తమ విద్యార్థులు దేశ, విదేశాలలో తమ కళను ప్రదర్శించడం ఎంతో సంతోషకరం అని, అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జన్నారం మండలంలోని పలువురు డాన్స్ మాస్టర్లను, విద్యార్థులను ఆమె ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా దేశ విదేశాలలో నృత్య ప్రదర్శనలు చేసి మండల ఖ్యాతిని మరింతగా పెంచాలని ఆకాంక్షించారు.

# జనగణనలో కులగణన హర్షణీయం

బిసి సంఘాల నాయకులు



**ప్రజాపక్షం / మంచిర్యాల :** కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టడం హర్షణీయమని బిసి సంఘాలు అభిప్రాయపడ్డాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిసి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల గణాంకాల పరిశీలనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కుల గణాంకాల ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితిని సమగ్రంగా తెలుసుకోవచ్చని, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, మైనారిటీ వర్గాల జనాభా, జీవన స్థితిగతులు, విద్యా ఉద్యోగ అవకాశాల్లో వారి స్థానంపై స్పష్టత వస్తుందని వారు పేర్కొన్నారు. ఓబిసి వర్గాలకు ఇది ఎంతో అవసరమైన విజయమని నాయకులు అన్నారు. దశాబ్దాలుగా ఓబిసి వర్గాలు తమ జనాభాకు తగ్గట్టుగా హక్కులు, ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగాల్లో సమాన అవకాశాల కోసం పోరాడుతున్నాయని, సరైన గణాంకాలు లేకపోవడంతో ఆ డిమాండ్లకు బలం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణాంకాల ఆమోదం ఓబిసిల న్యాయమైన పోరాటానికి మద్దతునిస్తుందని వారు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రివర్గ సభ్యులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలకు బిసి సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు పేరం ఆలేఖ్య, దుర్గం రాజేశం గౌడ్, గుమ్ముల శ్రీనివాస్, ఒడ్డేపల్లి మనోహర్, విద్యార్థి నాయకులు చేరాల వంశీ, నటేశ్వర్, హరీష్ గౌడ్, రాజేష్ చారి, శ్రీనివాస్, శివ తేజ, శ్రీశైలం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మండల విద్యాశాఖ అధికారి మల్లేశం

**ప్రజాపక్షం/ తాండూర్ :** తాండూర్ మండలంలోని తంగళ్లపల్లి, తాండూర్, రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వేసవి శిబిరాల నిర్వహణకు ఎంపికయ్యాయని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి మల్లేశం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి శిబిరాలకు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు చదివే విద్యార్థులు అర్హులని తెలిపారు.శిబిరంలో కరాటే, డ్రాయింగ్, క్రాఫ్ట్, కుట్లు, అల్లకం, డ్యాన్స్ వంటి వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా వివిధ రకాల ఆటపాటలు కూడా నేర్పుతారని, ఈ శిబిరం పదిహేను రోజుల పాటు ఉదయం పూట మాత్రమే కొనసాగుతుందని తెలిపారు. శిబిరానికి హాజరైన విద్యార్థులకు స్నాక్స్, మంచి నీటి సౌకర్యం కల్పిస్తామని వివరించారు.

# మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్ హబీబ్ పాషా

**ప్రజాపక్షం/ బెల్లంపల్లి :** తాండూర్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ హబీబ్ పాషా మానవత్వం చాటుకుని అందరి మన్ననలు పొందారు. శుక్రవారం ఉదయం ఆటోలో ఐబి నుండి మంచిర్యాలకు వెళ్లే క్రమంలో ఓ మహిళా ప్రయాణికురాలు హైటెక్ సిటీ వద్ద దిగారు. ఆ సమయంలో ఆమె తన బ్యాగును ఆటోలోనే మరిచిపోయారు. ఆటో కాసేపటికి వెళ్లిపోయాక తన బ్యాగులో సుమారు మూడు లక్షల రూపాయల విలువైన బంగారం ఉందని గుర్తించి ఆందోళన చెందారు. వెంటనే ఆమె తాండూర్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ భాషాకు విషయం తెలియజేశారు. సంగతి తెలిసిన వెంటనే ఆటో యూనియన్ అధ్యక్షుడు హబీబ్ భాషా స్పందించి ప్రయాణికురాలు తెలిపిన డ్రైవర్ పోలికలు, వారి సంభాషణ ఆధారంగా అతను బజాజ్ షోరూమ్‌కు సర్వీసింగ్‌కు వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే బజాజ్ షోరూమ్ సిబ్బందితో మాట్లాడి వారి సహకారంతో ఆ డ్రైవర్‌ను గుర్తించారు. అనంతరం మరిచిపోయిన బ్యాగును, అందులోని మూడు లక్షల రూపాయల విలువైన బంగారాన్ని మహిళా ప్రయాణికురాలికి సురక్షితంగా అప్పగించారు. మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్ హబీబ్ పాషాను తాండూర్ మండల ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాలు విజయవంతం చేయండి

**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యుత్ భద్రతా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆ శాఖ ఎస్‌ఇ రాథోడ్ శేషారావు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 1 నుంచి 7 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు వారోత్సవాల్లో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యుత్ వినియోగదారులకు, ముఖ్యంగా రైతులకు అవగాహన కల్పిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నామని ఆయన చెప్పారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

# పదో తరగతిలో విజయం సాధించిన విద్యార్థులకు జిఎం అభినందనలు

**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నస్పూర్, శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాసు అభినందించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 62 మంది విద్యార్థులలో 61 మంది ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. గత సంవత్సరం 97 శాతం ఉత్తీర్ణత ఉండగా, ఈ సంవత్సరం 98.4 శాతం ఫలితాలు రావడం సంతోషంగా ఉందని ఆయన కొనియాడారు. మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జిఎం ఎన్ సత్యనారాయణ, డిజిఎం పర్సనల్ పి. అరవింద రావు, పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, అనురాధ, శ్రీపతి రావు, శ్రావణ్ పాల్గొన్నారు.

# ఆర్మూర్ కెజిబివిలో సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం / ఆర్మూర్ :** రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష తెలంగాణ ఆద్వర్యంలో కెజిబివిలో ఆర్మూర్‌లో ఈనెల 5వ తేదీ నుంచి 20 వరకు జిల్లా స్థాయి సమ్మర్ క్యాంప్‌ను రెసిడెన్షియల్ మోడ్‌లో నిర్వహించనున్నారని డాన్స్, మ్యూజిక్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ స్కిల్స్, పెయింటింగ్ వంటి అంశాల్లో శిక్షణపొందటానికి ఆసక్తిగల విద్యార్థినిలు ఆర్మూర్ కెజిబివిలో ఈనెల 2వ తేదీ నుంచి 4 వరకు ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు పేర్లు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దూమపానం చేసిన వ్యక్తులతో చెట్లకు నీళ్లు పోయించిన జడ్జి

ప్రజాపక్షం/ఎడపల్లిః నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రం వద్ద దూమపానం చేస్తూ పట్టుబడిన వ్యక్తులకు బోధన్ 2క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి కోర్టు ఆవరణలో చెట్లకు నీళ్లు పోయాలని తీర్పు వెల్లడించారని ఎడపల్లి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గత నెల 12న ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడటం జరిగిందని, అతనిని బోధన్ కోర్టులో హాజరు పర్చగా జడ్జి శేష తల్ప సాయి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రం వద్ద దూమపానం చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు బోధన్ కోర్టు జడ్జి వినూత్నంగా తీర్పు వెల్లడించారు. వారికి కోర్టు ఆవరణలో చెట్లకు నీళ్లు పోయాలని తీర్పు వెల్లడించారు. ఇలా బోధన్ కోర్టు జడ్జి వెల్లడించే తీర్పులపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వైవిధ్యంగా తీర్పులు వెల్లడిస్తే తప్పులు చేసేందుకు జనాలు జంకుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఇళ్ల సర్వే పరిశీలించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటాకుర్దు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల సర్వేని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బాల గంగాధర్, ఎంపిఓ మధుకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లోకి అనుమతి లేని సేంద్రియ ఎరువులు : డి.ఏ.ఓ అంజి ప్రసాద్



**ప్రజాపక్షం/సోన్ :** పసుపు మొక్క జొన్న పంటలో సేంద్రియ ఎరువుల వినియోగం రైతులు సుస్థిర వ్యవసాయ విధానాలపై సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వీరు మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు విధిగా చేసుకొని సిపార్సు చేసిన రసాయన ఎరవులు మాత్రమే వాడాలని,రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి మంచి నాణ్యమైన పంట దిగుబడులు పొందాలని,గ్రామాల్లోకి అనుమతిలేని సేంద్రియ ఎరువు పేరుతో రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.వాటి పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు విద్యాసాగర్,మండల వ్యవసాయాధికారి వినోద్ కుమార్,ఏఈఓ అశోక్ కుమార్,విశ్వా ఆగ్రో టెక్ సంస్థ సీఈవో సుభాస మేనేజర్ కృష్ణ పాల్గొన్నారు.తదనంతరం భూసార పరీక్ష నిర్వాహకురాలు షహనాజ్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం 5 నిమిషాల్లో భూసార పరీక్ష చేశారు.రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# బాలికల భవిష్యత్ కి బలమైన బాట బాలశక్తి

## కలెక్టర్ అభిలాష అభినవ్..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు,రీజినల డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల,విద్యాశాఖ సెక్రటరీ యోగితారాన అహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతి గృహ పాఠశాలలలో అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్,ఫైనాన్షియల్ లిటరసీ,స్కిల్ డెవలప్‌మెంట్,ఎన్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు.బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం,వెల్నెస్,ఆర్థిక అవగాహన,నైపుణ్య అభివృద్ధి,సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కోడింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంతటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు.నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ డైరెక్టర్ రమేష్,జాయింట్‌డైరెక్టర్ లక్ష్మీ నరసమ్మ,జిల్లాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి వెన్యూ సదస్సులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్(ఎంసీఆర్ ఎచ్ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సదర్భంగా మంత్రి మాట్లాడుతూ,పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12,759 దరఖాస్తులు వచ్చాయని,రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని,ప్రతి దరఖాస్తును మే నెలా ఖరులోపు పూర్తిగా పరిశీలించి,జూన్2 నాటికి పరిష్కరించాలని తెలిపారు.దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ భూముల్లో పోజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.పట్టాల ఉండి పోజిషన్ లేకపోయినా,తగిన దశల వారీగా పరిశీలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికలు,మీడియా ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీఓ లు రత్న కళ్యాణి,కోమల్ రెడ్డి,హోసింగ్ పిడి రాజేశ్వర్,ఏ.డి సర్వ్ అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# నీరు గారిన మొక్కల లక్ష్యం...?

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల పైగా లక్ష్యం...!!

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్ర ప్రభత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. మొదటి దశ 37 లక్షల పైగా కాగా మొక్కల లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్ష్యం పూర్తికాక,పెట్టిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విస్మరించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మొక్కలు మాత్రం కానరావటం లేదు. ఇతర శాఖలు కూడా లక్ష్యం పూర్తి చేయలేదని విమర్శలు లేకపోలేదు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల మొక్కలు నాటేందుకు టార్గెట్ ఇచ్చారు. స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు.గత ప్రభుత్వం హయాంలో హరితహారం కార్యక్రమం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టింది.సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం అధికారులు,ఉద్యోగుల నిర్లక్ష్యంతో అబాసు పాటౌతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ లక్ష్యాన్ని,మంచి ఉద్దేశాన్ని నీరు గార్చటమేకాక,అడపా దడపా,అక్కడక్కడ నాటిన మొక్కలకు సైతం రక్షణ చర్యలు తీసుకోక పోవటం సరైంది కాదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు మొక్కల పెంపకం ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. గ్రామాల్లో అంతర్గత రహదారుల,ప్రధాన రహదారుల ఇరు ప్రక్కల,ఖాళీ ప్రదేశాలలో,ప్రభుత్వ కార్యాలయాలు,నివాస ప్రదేశ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అందరికీ తెలిసిందే,మొక్కలు నాటేందుకు ఒక్కో గొయ్యికి సూమారు 72 రూపాయలు వరకు చెల్లిస్తుంది.

ఇతర చర్యలకు 24 రూ పాయల వరకు చెల్లిస్తారు. నాటిన మొక్కలను కాపాడేందుకు ప్రతి నాలుగు వందల మొక్కలకు ఒక వాచర్ నియమించి రోజుకు 300 రూపాయల ఖర్చు ఇస్తున్నారు. ప్రభు త్వం ఒక్కో మొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి.ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం,ఉద్యోగుల పర్యవేక్షణ పట్టించుకోక పోవడం వంటి లోపాల కారణంగా నాటిన మొక్కలు మాయమైపోతున్నాయి.ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక




**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్యంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బర్ల కిరణ్ కుమార్, కోశాధికారిగా రాచకొండ జగ్గారావులను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన మున్నూరు కాపు కుల బాంధవులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కుల సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, అభ్యున్నతికి తోడ్పడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు తన్నీరు సురేష్, ముదాం మల్లేష్, బర్ల కొండయ్య, అంగల దేవయ్య, మదునయ్య, యువకులు పిర్సింగుల వినోద్, గాజుల ప్రశాంత్, మలిశెట్టి మల్లేష్, రాజశేఖర్, స్వామిశెట్టి రాజు, అంగల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మే 01నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01మే నుండి 31 మే వరకు,జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు,ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు,నిషేదిత అయుధములను వాడరాదు.ప్రజలకు ఇబ్బంది,చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను,జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం,రాళ్ళను జమ చేయుట,ధరించి సంచరించుట వంటివి నిషేదం,లౌడ్ స్పీకర్‌లు,డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేదము,నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్న భోజనం




**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ప్రారంభించారు. కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి సౌకర్యార్థం ఇస్కాన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విఠల్ తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వరుణ్, ఇస్కాన్ ప్రతినిధులు అశోక్, ఆత్మ నిత్యాఇదాస్, కేశవ ప్రభు యాదవ్, నర్సింలు ప్రభు, రాధిక, కృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఇన్‌చార్జి ఎంపిడివోగా ముజాహిద్

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ ఎంపిడివో బషీరుద్దీన్ ఇటీవల ఉద్యోగ విరమణ పొందడంతో ఎంపిడివో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముజాహిద్ శుక్రవారం ఇన్‌చార్జి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీల నిర్వహణతో పాటు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

# వరద కాల్వలో దూకి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/మోర్తాడ్: వరద కాల్వలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.విక్రమ్, స్థానికులు తెలిపిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మోర్తాడ్ కేంద్రానికి చెందిన కట్టేకొల్ల గోపినాథ్(51) వ్యక్తి గత 12సంవత్సరాల నుంచి ఎడమ కాలుకు ఉన్న పుండుతో బాధ పడుతున్నాడన్నారు. అతని కూతురు ప్రేమ వివాహం చేసుకొని గొడవల కారణంగా వీరి ఇంట్లోనే ఉండటం వల్లన కట్టేకొల్ల గోపినాథ్ తనకు జీవితంపై విరక్తి చెందాడన్నారు. బుధవారం రాత్రి పది గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిన గోపినాథ్ వరద కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. గోపినాథ్ భార్య మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బి.విక్రమ్ తెలిపారు.

# మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల మహిళా సమాఖ్య సాధారణ సమావేశం నిర్వహించడం జరిగిందని, అలాగే మహిళ సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని సీసీ తడకల శ్రీనివాస్ తెలిపారు. అధ్యక్షులుగా ఎర్రోజి లత దోనకల్, కార్యదర్శిగా లావణ్య సుంకేట్, కోశాధికారిగా వరలక్ష్మి మోర్తాడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం సీసీ తడకల శ్రీనివాస్ వీరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీపిఎం మారుతి, ఏపీఎం ప్రమీల, సీసీలు తడపాకల్ మహేందర్, గాజుల శ్రీనివాస్, రాజేశ్వర్, తడకల శ్రీనివాస్, అకౌంటెంట్ మోహన్, స్వప్న, రాజన్న, అన్నీ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇల్లుపై నుండి విద్యుత్ తీగలు ఉండడంతో ఇండ్ల మరమ్మతులు చేసుకునేందుకు కూలీలు, నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండ్లపై నుండే విద్యుత్ తీగలు వెళ్ళడం వల్ల సంబంధిత శాఖ అధికారులు విద్యుత్ తీగలు సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామసభలు ప్రజల అభిప్రాయాలకు అద్దం పట్టేలా ఉండాలి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు,ప్రజా ఫిర్యాదుల విభాగం (డి.ఎ.ఆర్.పి.జీ) కేంద్ర సిబ్బంది,ప్రజా ఫిర్యాదులు,పెన్షన్ల మంత్రిత్వ శాఖ,డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ),తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ భాగస్వామ్యంతో నిర్మల్‌లో రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు.శుక్రవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జెడ్పీ సీఈవో గోవిందు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామసభలు ప్రజల అభి ప్రాయాలకు అద్దం పడే వేదికలని,ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా పాలనలో పారదర్శకత,బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు.శిక్షణ ద్వారా పంచాయతీ కార్యదర్శులు తమ విధులను మరింత మెరుగుపరుచుకునే అవగాహన పొందుతారని ఆయన వివరించారు.మొదటి రోజు గురువారం కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్థాయిలో సమాచార హక్కు చట్టం 2005,పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు,మహిళా గ్రామసభలు,స్వయం సహాయక బృందాలతో సమన్వయం వంటి అంశాలపై నిపుణులు అధికారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ ఆదిలాబాద్ శిక్షణ కేంద్ర మేనేజర్ ఏ.రాజేశ్వర్,ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సందీప్,రిసోర్స్ పర్సన్స్ సాయిప్రసాద్,తిరుపతి రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : వేసవి తీవ్రతను దృ ష్టి లో పెట్టుకుని వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృతస్థాయిలో అవగహన కార్యక్రమాలు చేపట్టాలని ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయాల్సినవి చేయకూడని వాటిపై క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రతో వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధిహామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆస్పత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సీహెచ్‌సీలలో వైద్యాధికారులు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లే తక్షణ చికిత్స చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# మనిషిని మనిషిగా గౌరవించాలి... ఆలోచించి లక్ష్యంవైపు అడుగులు వేయాలి

ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎస్. భరత లక్ష్మి




ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :పిల్లలుగా మనిషిని మనిషిగా గౌరవించాలి... ఆలోచించి లక్ష్యం వైపు అడుగులు వేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.వి.ఎస్. భరత లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌బివిఆర్‌ఆర్ పాఠశాలలో పోలీసు కమిషనర్ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు వారం రోజులపాటు ఏప్రిల్ 25 నుండి మే 2 వరకు ఫ్రీ పోలీసు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి హాజరై మాట్లాడారు. పిల్లలు తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని, సెల్‌ఫోన్ ఎంత దూరం ఉంచితే అంత మంచిదన్నారు. భవిష్యత్తులో కెరీర్ బిల్డప్ చేసుకోవాలని, క్యారెక్టర్ బిల్డప్ చేసుకోవాలని సూచించారు. అయితే ఇందులో కెరీర్ బిల్డప్ కన్న, క్యారెక్టర్ బిల్డప్ జీవితకాలం ఉపయోగపడుతుందన్నారు. తల్లిదండ్రులు చెప్పినమాటలు విని వాటిని మనం అలవాటు చేసుకున్నప్పుడు మనం ఇతరులతో ఎలా మాట్లాడాలో మంచి మెళకువలు నేర్చుకోగలిగిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయిచైతన్య మాట్లాడుతూ బాలికలు సమాజంలో ఎలా ఉండాలనే విషయాలను క్యాంపులో నేర్చుకున్నారన్నారు. అనంతరం సమ్మర్ క్యాంప్ హాజరైన విద్యార్థినిలకు సర్టిఫికెట్లు న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొబేషనర్ ఐపిఎస్ సాయికిరణ్, నిజామాబాద్ సౌత్, రూరల్ సిఐ సురేష్‌కుమార్, రిటైర్డ్ ఇన్స్‌పెక్టర్ కిషన్, తైక్వాండో ట్రెయినర్ మనోజ్, జేసిఐ సభ్యులు విజయానంద్, ఆర్‌బివిఆర్‌ఆర్ సొసైటీ సభ్యులు మహేందర్ రెడ్డి, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ లో కోట్లు విలువచేసే భూమి కబ్జా..

# చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ నడి ఒడ్డున చైన్ గేట్ వద్ద మురికి కాలువకు అనుకొని ఉన్న కోట్ల రూపాయల విలువ చేసే ఎకరం భూమిని కబ్జా చేసి,ఆక్రమించుకున్నారని,నిర్మల్ ఆర్డీవోకు సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం,ఆధ్వర్యంలో విన్నతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు.పాత సర్వేనెంబర్ (1110,1109,1332,1336)కొత్త సర్వే నంబర్లు (2004,2404) ఈ భూమిని నిర్మల్ లో అత్యంత ధనవంతుడు కబ్జా చేశారని,ఈ కబ్జా నుండి భూమిని కాపాడి పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.కొన్ని సంవత్సరాలుగా ఈ భూమిపై విచారణ జరుపుతున్నామని చెబుతున్నటువంటి అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల ఈ భూమిని కబ్జా చేసి వేలాది ట్రిప్పుల మట్టి పోసి మురికి కాలువను చిన్న కాల్వలాగా మార్చి కబ్జా చేశారు.కానీ అధికారులు పట్టించుకోవ డం లేదు. ఇది గతంలో ప్రముఖ పత్రిక అయినటువంటి ఏ ఫ్రంట్ పేజీలో కూడా రావడం జరిగింది.కానీ అధికారుల కు చీమకుట్టినట్టు లేదు.వెంటనే దీనిపై విచారణ జరిపి క బ్జా నుండి స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇంటి స్థలాలకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుర్గం నూతన్ కుమార్,ఠాగూర్ తిరుపతి డిమాండ్ చేస్తున్నారు.

# స్మశానవాటిక పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : స్మశానవాటిక పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కంఠేశ్వర్‌లో పుర పరిపాలన పట్టణ అభివృద్ధి శాఖ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న కంఠేశ్వర్ సార్వజనిక్ స్మశానవాటిక శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. 19వ డివిజన్ కంఠేశ్వర్ సార్వజనిక్ స్మశానవాటికలో వెయిటింగ్ హాల్ బర్నింగ్ ప్లాట్‌ఫారం, ప్రహరీగోడల నిర్మాణానికి 14వ ఆర్థిక సంఘం ద్వారా 27 లక్షల వ్యయంతో పనులు ప్రారంభానికి శంకుస్థాపన చేశామన్నారు. స్మశానవాటిక నిర్మాణ పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. స్మశానవాటిక అభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో ఈఈ మురళి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మి నారాయణ, తాజా మాజీ కార్పోరేటర్ న్యాలం రాజు, నాయకులు రవి, చంద్రమళి, ప్రభాకర్‌రెడ్డి, జగదీశ్వర్, రవి, సాయి ప్రవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ చీఫ్ సెక్రటరీని కలిసిన టిఎన్‌జిఓస్ కార్యవర్గం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ చీఫ్ సెక్రటరీగా పదవీబాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రామకృష్ణారావును సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ జెఎసి రాష్ట్ర చైర్మన్, టిఎన్‌జిఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేన్(ముజీబ్) అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపామని జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ఇతరత్రా సమస్యలపై చర్చించామని తెలిపారు. జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టిఎన్‌జీఓ రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్‌రెడ్డి హాజరై పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బాన్సువాడ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా కోణాల గంగారెడ్డి



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ పట్టణ బిజెపి అధ్యక్షుడిగా కోణాల గంగారెడ్డిని నియమించినట్టు జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడుగా నియామకమైన కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో రానున్న మునిసిపల్ ఎన్నికల్లో కాషాయపు జెండా ఎగురవేస్తామన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతామని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తు పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బిజెపి నాయకులు



ప్రజాపక్షం/మనోహరాబాద్:కేంద్ర క్యాబినెట్ లో కులగణన జనగణన బిల్లును ఆమోదించినం దుకు మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో జాతీయ రహదారి వద్ద శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్య క్షులు, సీనియర్ బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 60 ఏళ్ల పాలనలో ఏనాడు కాంగ్రెస్ పార్టీ దేశంలో కుల గణన చేపట్టలేదు బిసిల హక్కు లను కాలరాయడం, బిసిల రిజర్వేషన్లు అనిచివే యడమే కాంగ్రెస్ చరిత్ర అని పేర్కొన్నారు. కానీ నరేంద్ర మోదీగారి ప్రభుత్వం కేంద్ర క్యాబి నెట్ లో కులగణన జనగణన ఆమోదించినం దుకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, బిజెపి గ్రామ అధ్యక్షుడు , గ్రామ బూత్ ఈరక్క గోపాల్, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



ప్రజాపక్షం/నిజాంపేట:నిజాంపేట మండల కేంద్రం లోని నస్కల్ గ్రామంలో శుక్రవారం ఉమ్మడి మండలాల ఆర్ఎంపి పిఎంపీ జీవీకే ఆధ్వర్యంలో ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్, థైరా యిడ్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచిత మందు లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఆర్ఎం పీలు, జీవీకే 108 సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియం చేసుకున్న గ్రామ ప్రజ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జీవీకే వారి ఆధ్వర్యంలో ఆర్ఎంపీ డాక్టర్లకు సిఆర్పి ట్రైనింగ్ ఇచ్చి అవగాహన కల్పించారు.ఎమర్జెన్సీ సమయంలో సిపిఆర్ ఎలా చేయాలో తిరిగి ఎలా ప్రాణం పోయ్యాలే అనే దానిపై జీవీకే 108 సంస్థ ద్వారా ఆర్ఎంపీలకు అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో ఉచిత వైద్య శిబి రాన్ని ఏర్పాటు చేసిన ఆర్ఎంపి, పీఎంపి, డాక్ట ర్లకు జీవీకే సంస్థ వారికి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ఎంపి పి.ఎం.పి ప్రెసిడెంట్ బైరవరెడ్డి, ఎంపిపి దేశెట్టి సిద్ధరాములు, దుబాసి సంజీవ్ కార్యదర్శి మమత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలతో అధిక లాభాలు



ప్రజాపక్షం/కొండపాక:ఆయిల్ పామ్ తోటలతో రైతులకు అధిక దిగుబడులు వచ్చి లాభాలు పొందవచ్చని ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి భాస్కర్‌రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి శివరా మకృష్ణ అన్నారు.కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు వేసిన ఆయిల్ పామ్ తోటలను పరిశీలిం చారు.ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు.ఆయిల్ పామ్ తోటల సాగుకు ప్రభుత్వం అధిక సబ్సిడీ అందిస్తుందని పేర్కొన్నారు.మార్కెట్లో పంటకు మంచి ధరకు విక్రయించి రైతులు లాభాలు పొందవ చ్చని వివరించారు.రైతులు కోరినటువంటి క్షేత్రస్థాయి అవగాహన సదస్సుల కోసం జిల్లా వ్యాప్తంగా ప్రణాళి కలు సిద్ధం చేశామని అధికారులు తెలిపారు.వేసవికా లంలో ఆయిల్ పామ్ తోటలలో నీటి యాజమాన్య పద్ధ తుల గురించి వివరించారు.వేసవిలో రైతులకి నీటి లభ్యత తగ్గినప్పటికి కూడా ఆయిల్ పామ్ తోటలకి సరి పడా నీటిని సమర్థవంతంగా ఎలా అందించాలో వాటికి తగిన పద్ధతులను రైతులకు వివరించారు.ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యం గురించి రైతులు వాడ వలసిన ఎరువుల గురించి వివరించారు.ఆయిల్ పామ్ తోటలలో సస్యరక్షణ చర్యలు అంతర పంటల యాజ మాన్యం పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో మండల ఉద్యాన అధికారి కౌసల్య, ఆయిల్ ఫెడ్ ఏరియా ఆఫీసర్ శంకర్, వ్యవసాయ ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది, ఏఈఓలు రమ్య శ్రీ, మౌనిక, ఆయిల్ పామ్ తోట సాగు చేసిన రైతులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




ప్రజాపక్షం/కొల్చారం:భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు హరీష్ ఆధ్వ ర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, కేంద్ర క్యాబినెట్ తీసుకున్న కుల గణన తో పాటు జనగణనను చేపడుతు న్సందున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరి గింది. అదే విధంగా 60 ఏళ్ల పాలనలో ఏ నాడు కాంగ్రెస్ దేశంలో ఏ విధమైన కుల గణన చేప ట్టలేదు బడుగు బలహీన వర్గాల వారికి బీసీ, ఎస్సీ, ఎస్టీ వారికి కూడా నిజమైన సంక్షేమ ఫలాలు అందుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవికాంత్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఫుల్ సింగ్, బూత్ అధ్యక్షులు తలారి శేఖర్, పోచందర్, గంగరాజు, అంజనేయులు, మదన్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ప్రమేయం లేకుండా ఇల్లు మంజూరు

### ఎంపిడిఓకి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు

ప్రజాపక్షం/వాజేడు:అధికార పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా అర్హత కలిగిన పేదలకే ఇందిరమ్మ ఇళ్లలను మంజూరు చేయాలని, సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇళ్ళను అమ్ముకుంటున్నట్లు వస్తున్న వార్త లపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని సంతపాకల సెంటర్ నుండి ఎంపిడీఓ కార్యా లయం వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపి డీఓ విజయ కి అందజేశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లా డుతూ, మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం సర్వే నిర్వహించి సర్వే చేసిన లిస్టును పక్కనపెట్టి అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, ముడుపులు చెల్లించే వాళ్లకు మాత్రమే లిస్టులో పేరు పెడుతున్నట్లు వస్తున్న వార్తలపై పూర్తిస్థా యిలో దర్యాప్తు చేయాలని, అసలైన పేదలను పక్కకు నెట్టి ఇళ్లు ఉన్న వాళ్లకు, ఆర్థిక బలం ఉన్నవాళ్లకు అధి కార పార్టీ నాయకుల అండదండలతో ఇళ్లలను మంజూరు చేస్తున్నట్లు అనేక పుకార్లు గ్రామాల్లో వ్యాపిస్తు న్నాయని, వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి అర్హత కలి గినటువంటి పేదలకు మాత్రమే ఇళ్లు మంజూరు చేయా లని, అలా కాకుండా అధికార పార్టీ చెప్పిన వాళ్లకు మాత్రమే ఇళ్లులు మంజూరు చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతామని, ప్రజలను సమీక రించి పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని, అనేక రోజులుగా గ్రామస్థాయిలో అభ్యర్థుల ఎంపిక కోసం సర్వేల మీద సర్వేలు చేసి ఎంపిక విషయానికి వచ్చేసరికి ప్రజాప్రతినిధులు చెప్పారని, అధికార పార్టీ నాయకులు చెప్పారని, దొడ్డి దారిన లిస్టులు ఎంపిక చేస్తున్నారని మండల వ్యాప్తంగా లబ్ధిదారులు ఆందోళనకు గురవుతు న్నారని, ఈ పుకార్లపై పూర్తిస్థాయిలో సర్వే చేసి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని, వ్యక్తుల వారీగా, పార్టీల వారీగా లబ్ధిదారులను చూస్తున్నారని, ఇది ఒక పార్టీకి సంబంధించిన సంక్షేమ పథకం కాదని, ఇది ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకమని, ఇది ఎంతవరకు సరైందికాదని, జిల్లా స్థాయిలో కొంతమంది అధికారులు వాళ్ళు ప్రతిపాదించిన పేర్లనే పంపాలని గ్రామీణ స్థాయిలో ఒత్తిడి చేస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకంలో మార్చారని, దీనికి అధికారుల సపోర్టు బాగాఉందని, ఇదే పద్ధతిలో లిస్టులు కనుక ఫైనల్ చేస్తే అభ్యర్థుల లిస్టు బయటకు వచ్చాక ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న పేదలు ఇంకా సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు చేసుకునే దుర్భార్గపు స్థితికి ప్రభుత్వాలు తీసుకొచ్చాయని, పేద లను ఇంకా పేదరికానికి నెట్టుతున్నారని, పేదలకు దక్కా ల్సినటువంటి సంక్షేమ పథకాలను కూడా ధనవంతు లకు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వాలు, అధికారులు మారాలని, ఇలాచేస్తే కమ్యూ నిస్టు పార్టీలు చూస్తూ ఊరుకోవని ఆయన అన్నారు.

### వస్తున్న పుకార్లను నమ్మకండి ఎంపిడిఓ విజయ

వినతి పత్రం ఇచ్చిన అనంతరం స్పందించిన ఎంపిడిఓ మాట్లాడుతూ పూర్తిస్థాయిలో దర్యాప్తు ఇంకా జరుగు తుందని, ఒకటికి రెండుసార్లు అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు చేస్తున్నామని, అభ్యంతరాలు వస్తే పరిశీలిస్తా మని, అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగేటట్లు చూసేందుకే మేము ప్రయత్నం చేస్తున్నామని, వస్తున్న పుకార్లను నమ్మొద్దని వారు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు , బచ్చల సొమ్మ్య, బత్తుల సంతోష్, తోలేం ముత్తయ్య, వేదం రమా దేవి, శాంతకుమారి, టింగ లింగయ్య, పూనెం కృష్ణ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల సేవలు భేష్

### మూడు రోజులుగా నిరంతరం పనిచేస్తున్న సిబ్బంది



ప్రజాపక్షం/గణపురం;గణపురం గత మూడు రోజులుగా గాలి దుమారం భారీ వర్షంతో బీభత్సం సృష్టించగా దాదాపు 100 పోల్స్ విరిగిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో విద్యుత్తుకు తీవ్ర అంతరాయం కలగడంతో విద్యుత్ శాఖ అధికారులు మూడు రోజుల నుండి రాత్రి పగలు కష్టపడి విద్యుత్తు ను సరఫరా చేయ డంతో వారి సేవలు బెష్ అంటున్నారు మండల ప్రజలు. గణపురం. సీతారాంపురం. నగరంపల్లి అప్పయ్య పల్లి. తదితర గ్రామాల్లో దాదాపు 100 విద్యుత్ స్తంభాలవరకు నేలకొరిగాయి. వైర్లు ఎక్కడిక క్కడ ఊసీ కింద పడ్డాయి. దీంతో మండలంలో పలు గ్రామాలు అంధకారంగా మారడంతో విద్యుత్ శాఖ అధికారులు ఎలాగైనా విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో ఏఈ వెంకటరమణ. సబ్ ఇంజ నీర్ రజనీకాంత్. లైన్మెన్ లు సిబ్బంది. మొత్తం కలిసి విద్యుత్ స్తంభా లను. వైర్లను ఉదయం నుండి రాత్రి 11 గంటల వరకు శ్రమించి దశలవారీగా విద్యుత్తును ప్రజలకు అందిస్తున్నారు. కొన్ని లైన్లు కట్ చేసి కరెంటును సరఫరా చేపిస్తున్నారు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ తో దగ్గర ఉండి చకాచకా పనులు చేపిస్తున్నారు. మూడు రోజులుగా ప్రజలు భారీ వర్షంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. నీళ్లు లేక సతమతమవుతుండగా ప్రజల కష్టాలను తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు ఎలాగైనా విద్యుత్తును అందించాలనే లక్ష్యంతో దగ్గర ఉండి పనులు చేపిస్తున్నారు. వారి సేవలకు మండల ప్రజలు కృతజ్ఞ తలు తెలుపుతున్నారు.

## సీతారాంపురం గ్రామస్థులకు మంచినీటి కష్టాలు

### జనరేటర్ సహాయంతో తాగునీరు అందజేత



ప్రజాపక్షం/గణపురం:గణపురం మండలంలో మూడు రోజులుగా భారీ వర్షం గాలి దుమారం బీభత్సం సృష్టించగా కరెంటు పోల్స్ నేలకొరిగాయి. దీంతో సీతారాంపురం గ్రామంలో మంచినీటి క ష్టాలు ఏర్పడడంతో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్య క్షుడు వైనాల వెంకటేష్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో జనరేటర్ సహా యంతో మంచినీటిని అందించాడు. గాలి దుమారం మూలంగా సీ తారాంపురం గ్రామానికి మూడు రోజులుగా విద్యుత్ సరఫరా కు అ ంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులకు నీళ్లు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. దీంతో వెంకటేష్ కు చెందిన జనరేటర్ ను తీ సుకువచ్చి బిసికాలనీలో ఉన్న బోరుకు బిగించాడు. మంచినీళ్లు రాగా గ్రామస్తులందరూ బోరు వద్దకు వచ్చి నీటిని పట్టుకున్నా రు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం



ప్రజాపక్షం/గణపురం:గణపురం మండలంలో అకాల వర్షం కారణంగా మండలంలో వరి పంట పూర్తిగా దెబ్బ తిందని , పంట చేతికచ్చే సమయానికి రైతులపై ప్రకృతి విలయతాండవం చేసిందని, రెండు రోజులుగా కురిసిన వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయా రని ప్రభుత్వం ఈ పరిస్థితులను విప త్తుగా పరిగణలోకి తీసుకొని నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు అందించాలని మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచం ద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా అధికారులు, జిల్లా మంత్రి చొరవ తీసుకుని రైతులను ఆదుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మిల్లర్లు రైతులకు సహకరించాలని, సివిల్ సప్లై అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ రైతులకు భరోసా కల్పించాలని పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు.